216) సామంతం

ప॥ ఇందరూ జీవులే యెంచి చూచితే- । నందులో భావము లవియే వేరు ॥

చ॥ అంతట జూచిన యాహారనిద్రలు । జంతురాసులకు సహజములు ।
సంతోషంబును సాత్వికగుణమును । శాంతచిత్తులకు సహజములు ॥

చ॥ మనసునగలకామక్రోధంబులు । జననశీలులకు సహజములు ।
వినయంబును ఘనవిజ్ఞానము స- । జ్జనుల కెప్పుడును సహజములు ॥

చ॥ విడువనియాసలు వేవేలుచింతలు । జడులకు నెందును సహజములు ।
బడి శ్రీవేంకటపతికొలువుదపము । జడియవిదాసులసహజములు ॥